# Asia Economic Dialogue - 2023 (February 23-25, 2023)

February 22, 2023

## ఆసియా ఎకనమిక్ డైలాగ్ – 2023 (ఫిబ్రవరి 23-25, 2023)

ఫిబ్రవరి 22, 2023

1. భౌగోళిక ఆర్థిక అంశాలపై పుణె ఇంటర్నేషనల్ సెంటర్ సహకారంతో విదేశీ వ్యవహారాల శాఖ సంయుక్తంగా ఏటా ఆసియా ఎకనమిక్ డైలాగ్ (ఏఈడీ) కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

2. 7వ ఏఈడీ 2023 ఫిబ్రవరి 23-25 మధ్య పుణెలో నిర్వహించబడుతుంది. 'ఆసియా మరియు వర్ధమాన ప్రపంచ వ్యవస్థ' అనేది ఈ కార్యక్రమ ప్రధాన థీమ్. అంతర్జాతీయ వృద్ధి అవకాశాలు; అంతర్జాతీయంగా దక్షిణాది దేశాలు జీ20 అజెండాను ఏ విధంగా తీర్చిదిద్దగలవు; మెటావర్స్: భవిష్యత్తును అర్థం చేసుకోవడం; మరియు వాతావరణ లక్ష్యాలను సాధించడం: భవిష్యత్‌లో అనుసరించాల్సిన మార్గం వంటి అంశాలపై కూడా ఇందులో చర్చించనున్నారు.

3. కార్యక్రమ ప్రారంభ సెషన్‌లో విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్, భూటాన్ ఆర్థిక మంత్రి శ్రీ లియోన్‌పో నామ్‌గే షెరింగ్, మాల్దీవుల ఆర్థిక మంత్రి శ్రీ ఇబ్రహీం అమీర్ చర్చాగోష్టి ఉంటుంది.

4. బ్రెజిల్, యూఎస్ఏ, యూకే, దక్షిణాఫ్రికా, భూటాన్, మాల్దీవులు, స్విట్జర్లాండ్, సింగపూర్ మరియు మెక్సికోతో పాటు పలు దేశాల నుంచి 44 మంది పైగా వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారు. అలాగే ఏఈడీ వెబ్‌సైట్ మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా చాలా మంది ఈ చర్చల్లో పాల్గొనున్నారు.

5. ఏఈడీ – 2023పై మరింత సమాచారం కోసం దయచేసి - https://puneinternationalcentre.org/asia-economic-dialogue-2023/ ను సందర్శించండి.

న్యూఢిల్లీ
ఫిబ్రవరి 22, 2023

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.